# Official Spokesperson's response to a media query on Pakistan’s official remarks in response to the media report on seizure of suspected material (uranium) in Bokaro last week

June 10, 2021

# బొకారోలో గత వారం అనుమానాస్పద పదార్థాన్ని (యురేనియం) సీజ్ చేయడంపై మీడియా కథనానికి స్పందనగా పాకిస్థాన్ అధికారిక వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ 10, 2021

**బొకారోలో గత వారం అనుమానాస్పద పదార్థాన్ని (యురేనియం) సీజ్ చేయడంపై మీడియా కథనానికి స్పందనగా పాకిస్థాన్ అధికారిక వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ, అధికార ప్రతినిధి ఈ విధంగా పేర్కొన్నారు:**

“గత వారం సీజ్ చేయబడిన పదార్థం శాంపిల్‌ను తగిన మదింపు మరియు ప్రయోగశాలలో విశ్లేషించిన అనంతరం ఆ పదార్థం యురేనియం కాదని అలాగే అణుధార్మికత కలిగినది కాదని భారత ప్రభుత్వానికి చెందిన అణు ఇంధన విభాగం పేర్కొంది. మీడియా నివేదికను చూపించి భారత్ గురించి పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన అసందర్భమైన వ్యాఖ్యలు, వాస్తవాలను తనిఖీ చేసుకోకుండా/ధృవీకరించుకోకుండా భారత్‌ను కించపరచాలన్న వారి వైఖరిని సూచిస్తాయి.

అంతర్జాతీయంగా నియంత్రించబడిన వస్తువులకు సంబంధించి భారత్ కఠినతరమైన చట్ట ఆధారిత నియంత్రణ వ్యవస్థను కొనసాగిస్తుందని కూడా నేను పునరుద్ఘాటిస్తున్నాను, ఇది అంతర్జాతీయ సమాజం ద్వారా గుర్తించబడిన మా నిర్దోషత్వంతో కూడిన వ్యాప్తి నియంత్రణ రుజువుల్లో ప్రతిబింబిస్తుంది.”

**న్యూఢిల్లీ**

**జూన్ 10, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.